AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com

akshithanews
akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 15 | ఆదివారం 13, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00





BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321


# కొండారెడ్డిపల్లికి నిధుల వరద







హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

కొండారెడ్డి పల్లి గ్రామంలో అత్యాధునిక సదుపాయాలతో రూ.18 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం, రూ.18 కోట్లతో చేపట్టే భూగర్భ మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రూ.64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి గుండా విద్యుత్ దీపాలంకరణ, రూ.32 లక్షల వ్యయంతో చిల్డ్రన్స్ పార్క్, బహిరంగ వ్యాయామశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి.

## రైతుల బోరు బావులకు ఉచితంగా సోలార్ పంపు సెట్లు

### తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్..



భద్రాద్రి కొత్తగూడెం:అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. రైతుల బోరు బావులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు అదనపు ఆదాయం వస్తుందని భట్టి ఆశాభావం వ్యక్తం చేశారు. అశ్వరావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నిర్మించిన పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. రూ.36కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టితోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ..” న్యూ ఎనర్జీ పాలసీపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలో రైతుల బోరు బావులకు ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. దీని ద్వారా రైతులకు కరెంట్ ఖర్చు ఉండదు. పైగా సోలార్ ప్యానల్స్ ద్వారా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం వస్తుంది. పంటతోపాటు పవర్‌పైనా అన్నదాతలు అదనపు లాభం పొందేలా పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాం. ముందుగా పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఖర్చుతో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టు చేపడతాం. విజయ దశమి రోజు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో బయో మాస్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రపంచమంతా థర్మల్ పవర్ నుంచి గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తోంది. తెలంగాణలో 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేశాం. బీఆర్ఎస్ పార్టీ నేతలు రుణమాఫీపై విమర్శలు చేస్తున్నారు. మేము చేసిన మంచిని చూసి వాళ్లు ఓర్వలేకపోతున్నారు. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రూ.73వేల కోట్లు తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించాం” అని చెప్పారు.

## శమీ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట : అక్షిత ప్రతినిధి :

విజయదశమి దసరా పర్వదినం సందర్భంగా సిద్దిపేటలోని శ్రీ ఉమాపార్వతీ సమేత కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శమీ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటిలింగేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని హరీశ్‌రావు ఆ భగవంతుడిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతిరూపమని.. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## కేసీఆర్ సీఎం అయ్యాక క్విడ్‌ప్రో

### కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డ మాజీ ఎంపీ..



హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎంపీ రవీంద్రనాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉద్యమం ముసుగులో ఆయన అన్ని వర్గాల ప్రజలు, ఉద్యమకారులను మోసం చేశారని విమర్శించారు. ఆయన బాధితులు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. టీఆర్ఎస్ ఆవిర్భావ సభ్యుడిగా ఉన్న తనను తెలంగాణ భవన్ నుంచి బయటకు గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు. చాలామంది నాయకుల రాజకీయ భవిష్యత్తుతో కేసీఆర్ ఆడుకున్నారని ఆరోపించారు. పార్టీ కోసం, తెలంగాణ కోసం ఉద్యమించిన వారిని బయటకు గెంటేశారని ఆరోపించారు. గిరిజనులు, మహిళలకు టికెట్లు ఇవ్వలేదన్నారు.

## ఈనెల 17న హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ ప్రమాణ స్వీకారం.. హాజరుకానున్న ప్రధాని..!



హర్యానా అక్షిత ప్రతినిధి :

ఇటీవలే జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసిన విషయం తెలిసిందే. దీంతో వరుసగా రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టబోతోంది. ఈ నేపథ్యంలోనే మరో ఐదు రోజుల్లో అక్కడ కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. మార్చి నెలలో మనోహర్ లాల్ ఖట్టర్‌ను తప్పించి బీసీ నేత నయాబ్ సింగ్ సైనీని సీఎం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీనే రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సైనీ నేతృత్వంలోని బీజేపీ కొత్త సర్కార్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం ఈనెల 17న పంచ కులలో జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించిన ట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ కార్యక్రమా నికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు కూడా హాజరు కానున్నట్లు సదరు కథనాలు వెల్లడిస్తున్నాయి.

## విశ్వవేదికపై తెలంగాణ సగర్వంగా నిలబడాలి: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :


విశ్వవేదికపై తెలంగాణ సగర్వంగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగా ఉండాలని, జన సంక్షేమానికి ప్రజాప్రభుత్వ సంకల్పం విజయపథాన సాగాలని రాసుకొచ్చారు.



## కెనడా ప్రధానితో ప్రధాని మోడీ చర్చలు..

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లావోస్ పర్యటనలో ఉన్నారు. లావోస్‌లో భారత్ – ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం లావోస్ పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని మోడీ .. ఆయా దేశా ధినేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబం ధాలపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రధాని మోడీతో శుక్రవారం భేటీ అయి నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడిం చారు. లాహోస్ లో జరుగుతున్న శిఖరాగ్ర సదస్సులో కలిసినట్లుగా పేర్కొన్నారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్ దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత హస్తం ఉందంటూ ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్య లతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. ఈ తరుణంలో ప్రధాని మోడీతో భేటీ అయినట్లు జస్టిన్ ట్రూడో పేర్కొన్నట్లు, తదుపరి చేయాల్సిన పనులు ఉన్నాయని మోదీతో చెప్పినట్లు కెనడా మీడియా వెల్లడించింది.



## కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి :

బీసీ కులగణనను పూర్తిగా సేకరించిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని స్పష్టత ఇచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్‌లో శనివారం దసరా పండుగ సందర్భంగా ఎల్లమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వే కోసం జీవో 18ను తీసుకొచ్చారని వివరించారు. ఈ సర్వే 60 రోజుల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. కులగణన ప్రక్రియలో రాష్ట్ర ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని, 60 రోజుల వ్యవధిలో ప్రతి ఇంటి వివరాలను సేకరించే విధానాన్ని ఖరారు చేసినట్లు తెలిపారు.

## శక్తి స్వరూపిణి దుర్గామాత చల్లని చూపు అందరి పై ఉండాలి.. ఎమ్మెల్యే..





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లో డ్రీమ్ వ్యాలీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి వేడుకలకు శనివారం ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి దశమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని కృప, కటాక్షాలు ప్రజలందరి పై సమృద్ధిగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ, నాయకులు రాఘవేందర్ గౌడ్, నీలం రెడ్డి, ద్రోణాచారి, లింగం గౌడ్, బ్రహ్మాచారి, డ్రీమ్ వ్యాలీ అసోసియేషన్ ప్రెసిడెంట్ హెచ్. దశరథ్, కాలనీవాసులు సుధాకర్, వేణునాథ్, భవాని, వరలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

## రాయల ని మర్యాదపూర్వకంగా కలిసిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్షిత /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భైరు హరినాథ్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల మొక్కను బహుకరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మైనార్టీలకు అవకాశం కల్పించాలి

### -ముస్లిం మైనార్టీ నేత రసూల్ మహ్మద్

**ఖమ్మం /అక్షిత :**



ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మైనార్టీలకు అవకాశం కల్పించాలని ముస్లిం మైనార్టీ నేత ఖమ్మం ఎంపి కాంటెస్టెడ్ అభ్యర్థి రసూల్ మహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంద్ర మెల్లగా ఎస్సీ ఎస్టీ బీసీ లతోపాటు ముస్లిం మైనార్టీ సభ్యులకు సైతం చోటు కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీలలో డైరెక్టర్ గా కనీసం ఒక్క మైనార్టీ నాయకులకు అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు.గతంలో ప్రతి మార్కెట్ కమిటీలో ఒక మైనార్టీ వ్యక్తికి డైరెక్టర్ గా అవకాశం కల్పించే వారని ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనార్టీలను రాజకీయల లలో నామినేట్ పదవులలో స్థానం కల్పించుకుండా కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిధి భౌరంపేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ కేతినేని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## విజయదశమి సందర్భంగా పలు ఆలయాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

విజయదశమి పండుగను పురస్కరించుకొని శనివారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం సచివాలయ నగర్ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకలలోబి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ అత్యంత ఘనంగా జరుపుకునే ఉత్సవాల్లో.. దేవీ నవరాత్రులు ఒకటి. తొమ్మిది రోజులపాటు దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజించి.. ఉపవాస దీక్షలు సైతం చేసి.. అమ్మవారిని కొలిచే పవిత్రమైన పండుగ అని మరియు మాతృస్వరూపిణి, శక్తి స్వరూపిణి, సకల కోర్కెలు తీర్చే చల్లని తల్లి దుర్గాదేవి మీకు.. ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగజేయాలని మనసారా కోరుకుంటూ.. ప్రజలందరికీ విజయ దశమి శుభాకాంక్షలుఈ కార్యక్రమంలో ఎల్లమ్మ తల్లి దేవాలయ చైర్మన్ వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , అధ్యక్షులు రామ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నారాయణ, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ట్రెజరర్ శ్రీధర్, సాంబశివరావు, రమేష్ బాబు,అశోక్ కుమార్, మరియు పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, శరత్ కుమార్, సుధీర్, కామేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఇలాకలో "గన్"కల్చర్ మొదలవుతోందా

- ఎమ్మెల్యేనోటి వెంట"గన్"గట్స్అయి నా మాటలు...

- ప్రభుత్వ చెక్కుల పంపిణీ లో మాటల యుద్ధం

- ప్రజా ప్రతినిధ లేక" రాజా ! రాజాదికరమా...

- ఓటు వేసిన ప్రజలకు న్యాయం జరిగేనా !






- ఆర్మూర్ అభివృద్ధి జరిగేనా! ఏంటి ఇ వైడూర్యం

**అక్షిత ప్రతినిధి:ఆర్మూర్,**

ఆర్మూర్,ఇలా కలో గన్ కల్చర్ మొదలవుతుందా అనే సందేహంలో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు విస్మయం చెందుతున్నారు. క్షత్రియ ఫంక్షన్ హాల్ లో జరిగిన సంఘాటనను మర్చిపోలేకపోతున్నరు? ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.దీనికి ఆర్మూర్, ఆలూరు మండలాల లబ్ధిదారులు క్షత్రియ కళ్యాణ మండపంలోకి పంపిణీ కార్యక్రమానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ముఖ్యఅతిథిగా వచ్చారు.కాంగ్రెస్ పార్టీ తరపున సీడ్స్ విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి, కూడా కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధులుగా కార్యక్రమంలోపాల్గొనడం సజావు గానే సాగింది అయితే కాంగ్రెస్ కు సంబంధించిన నాయకులను కార్యకర్తలను పోలీసులు ఏలాంటి ఆంక్షలు లేకుండా వెళ్ళనిచ్చారు. బిజెపి కార్యకర్తలను నాయకులను అడ్డుకోవడంతో అక్కడ కొంచెం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది పోలీసులకు బిజెపి కార్యకర్తలకు మాటల యుద్ధం కొనసాగింది అటు ఎంఐఎం కౌన్సిలర్ ఎమ్మెల్యే ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని అన్నారు. ఆ విషయం నాకెందుకు చెప్పలేదని ఎమ్మెల్యే అన్నారు. పాతబస్తీ లాగా ఇక్కడ నడదని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి అధికారి ప్రజల జీతగాల్లని ఎమ్మెల్యే అన్నారు.

### తంతు చూసి ఆవేశంతో రెచ్చిపోయిన ఎమ్మెల్యే

క్షత్రియ కళ్యాణ మండపంలో షాది ముబారక్, కళ్యాణ్ లక్ష్మి,లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వింతైన సంఘటన చోటు చేసుకుంది చెక్కుల పంపిణీ జరుగుతుండగా గేటు దగ్గర పోలీసులు బిజెపి కార్యకర్తల వాగ్వివాదం చూసిన బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, గట్స్ ఉన్న మాటలు మాట్లాడారు.నా దగ్గర ఏ అధికారులు గానీ పోలీసులు గాని మీకు నచ్చిన విధంగా చేస్తానంటే నా దగ్గర కుదరదని నేను లైసెన్స్"గన్" వాడుతున్నానని అనడంతో ఒకసారిగా సభ వేదిక దగ్గర ఉన్న రాజకీయ నాయకులు అధికారులు లబ్ధిదారులు ఒక్కసారిగా అవ్వాక్కయ్యారు.ఇది పాత బస్తి కాదని ఇది ఆర్మూర్ నా అడ్డా అని ఎమ్మెల్యే నోట ఇలాంటి గట్స్ మాటలు రావడంతో పలువురిని ఆశ్చర్యానికి గురిచేశాయి,ఆర్మూర్ నియోజకవర్గంలో ఎందరో ఎమ్మెల్యే పదవులు అనుభవించి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ ఇలాంటి గన్ గట్స్ మాటలు ప్రజల మధ్య ఎప్పుడు కూడా మాట్లాడలేదని లబ్ధిదారులు విస్మయం చెందారు.ఆర్మూర్ లో గన్స్ కల్చర్ మొదలగుపోతుందా? అని పలువురు నెటిజన్స్ అయితే ముక్కున వేలేసుకున్నారు. ఒక ప్రజా ప్రతినిధి ప్రజలు ఓట్లు వేస్తే గెలిచి అభివృద్ధి చేయడం చూసాం కానీ తుపాకులు,బంధుకులు, మాటలు మాత్రం ఇప్పుడే వింటున్నామని ఆర్మూర్ ప్రజానీకం అనుకుంటున్నారు.

# అంతా సుభిక్షంగా ఉండాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విజయదశమి(దసరా) సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం పాల్గొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిఒక్కరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పలు దసరా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్



# లారీ ఢీ వ్యక్తి మృతి




## పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి చీఫ్ శంకర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన యువకులు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా శనివారం రాయినీపాలెం గ్రామ శివారులో అశోక్ లీలాండ్ వాహనం వేగంగా, అజాగ్రత్తగా ఢీకొట్టడంతో బూర నాగయ్య(34) ఘటనా స్థలంలోనే మరణించారు. మరొకరు బూర సైదులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ సైదులును 108లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య స్రవంతి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసీసీ అధ్యక్షుడు కె.శంకర్ నాయక్ లు నాగయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గాయపడిన బూర సైదులుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. బసవయ్య గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్ ఉన్నారు.

# తిప్పన బర్త్ డే వేడుకలు...కేక్ కటింగ్ ...సంబరాలు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్షిప్ లో మాజీ ఎంఎల్ఏ తిప్పన విజయాసింహారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఆత్మీయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఏర్పాటు చేసిన కేక్లు కట్ చేసి శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఏస్ సీనియర్ నాయకులు నాగార్జునచారి, రాంబో శ్రీనివాస్రెడ్డి, నల్లమోతు సాంబశివరావు, జొన్నలగడ్డ రంగారెడ్డి, కె.వీరకోటిరెడ్డి, శ్యాంసుందర్రెడ్డి, ఎండీ.మాజీద్, మదార్ యాదవ్, వెలిశెట్టి రామకృష్ణ, హతీరం నాయక్, హరి, సాదినేని శ్రీనివాస్, వజ్రం, ఐల వెంకన్న, గంగాధర్, యువజన నాయకులు దినేష్, షోయబ్, భిక్షం యాదవ్,లింగరాజు యాదవ్, ఇమ్రాన్,ఆశింభాయ్, శివ,సురేష్, డైమండ్ చిన్న అనంతరం తేనీటి విందు ఆస్వాదించి ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# కోదాడ పట్టణంలో ముమ్మరంగా బిజెపి సభ్యత్వాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో ని 32 వ వార్డు బొడ్రాయి బజార్లో బిజెపి సభ్యత్వాలను జల్లా జనార్ధన్ ఆధ్వర్యంలో వార్డు మహిళలకు సభ్యతాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందబోతుందని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని వారు అన్నారు ఈ నెలలో పూర్తిస్థాయిలో సభ్యత్వాలు పట్టణ ప్రజలకు అందజేస్తామని వారు తెలిపారు.

# బైక్ స్కిడ్ అయి వ్యక్తి మృతి

## మృతిపై పలు అనుమానాలు

## వ్యక్తం చేస్తున్న మృతుని తండ్రి



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

బైకు కిడ్ అయ్యి వ్యక్తి మృతి చెందినాడు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం వద్ద ద్విచక్ర వాహనం స్కిడ్ అయి వ్యక్తి మృతి చెందినాడు. గరిడేపల్లి ఎస్ ఐ సలి కంటి నరేష్ అందించిన వివరాల ప్రకారం మృతుడు తొకల మహేష్ తండ్రి దుర్గయ్య గత కొంతకాలంగా ఎల్ /టీ ఫైనాన్స్ లో మార్కెటింగ్ ఏజెంట్ గా పనిచేస్తున్నాడు . శుక్రవారం రోజు కూడ ఉదయము సమయంలో తన గ్రామం లింగగిరి నుండి మునగాల తన బైక్ పై వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో రాయిని గూడెం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి సమయంలో బైక్ అదుపు తప్పి రోడ్ పక్కకు పడిపోవడంతో మృతుడుకి తలకు బలమైన గాయాలు అయ్యి రోడ్ పక్కన ఉన్న కాలువ లో పడి కొంత దూరం ప్రవాహం లో వెళ్లి మరణించినాడు అని ఎస్ ఐ నరేష్ తెలిపినారు. కానీ తన కుమారుడి మరణం పై అనుమానం ఉన్నది అని తండ్రి తోకల దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతుని పై పోస్ట్ మార్టం అనంతరం మృతదేహం వారికి అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపినారు.



# ఇందిరా మహిళా డెయిరీ యూనిట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండల కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రం ఇందిరా మహిళా డెయిరీ యూనిట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో విజయదశమి రోజున మొదలు పెట్టిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు విజయవంతమై దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.మొత్తం మహిళలతో నిర్వహించే ఇందిరా మహిళా డెయిరీ పరిశ్రమను సందర్శించడానికి దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు మహిళా సంఘాల సభ్యులు క్యూ కడుతారు.ఇందిరా మహిళ డెయిరీ ఏర్పాటుతో మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రజా ప్రభుత్వం తయారు చేయబోతున్నది.మహిళలతో కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇందిరా మహిళా డెయిరీ ని చాలా పకడ్బందీగా నిర్వహిస్తాం.పాల ఉత్పత్తి, పాల సేకరణ పాల అమ్మకాల ద్వారా వచ్చే ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందే విధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశాం.పాల ఉత్పత్తి చేయడానికి నియోజకవర్గంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు ప్రభుత్వం రెండు గేదెలను పంపిణీ చేస్తుందన్నారు.మండలంలో ఉన్న నిరుద్యోగులను ఎంపిక చేసుకొని వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇప్పించి గేదెలకు కావలసిన వరి, పచ్చి గడ్డి, దాణాను ఇంటింటికి సరఫరా చేయిస్తాము. పశువుల కావలసిన మందులు పంపిణీ చేయడంతో పాటు అత్యవసర సమయాల్లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు ప్రతి మండలంలో అంబులెన్స్లను ఏర్పాటు చేస్తాము.ప్రతి గేదెకు హెల్త్ కార్డు ఏర్పాటు చేయించి సక్రమంగా వైద్యం అందే విధంగా చర్యలు చేపడతాము.దృఢమైన సంకల్పంతో మీరందరూ సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్టు విజయాన్ని ఎవరు ఆపలేరు విజయం మీకే చెందుతుంది. ఈ డెయిరీ ఏర్పాటు ద్వారా మీ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిగా ఉన్నతంగా ఎదగడానికి దోహదపడుతుంది. మీ పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు మీరు అందించవచ్చు.వ్యవసాయ ఆధారితమైన మధిర నియోజకవర్గంలో కేవలం వ్యవసాయం ద్వారా మాత్రమే ఆర్థిక సంపద పరిమితం కావొద్దని భావించి ప్రత్యామ్నాయంగా ఆర్థిక వనరులు సమకూర్చడానికి చేసిన ఆలోచనల నుంచి వచ్చినదే ఇందిరా మహిళ డెయిరీ ప్రాజెక్ట్.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు 2010లో ఈ ప్రాజెక్టు గురించి నేను ఆలోచన చేశాను. 2011-12 సంవత్సరంలో ఈ ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకువచ్చాం. గుజరాత్ రాష్ట్రంలోని అమూల్ ముల్కనూరు డెయిరీ పరిశ్రమలకు నియోజకవర్గం నుంచి మహిళలను పెద్ద ఎత్తున పంపించి అధ్యయనం చేయించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలకులకు ప్రజల అన్న, మహిళల అన్న లెక్కలేని తనంతో వ్యవహరించి ఈ ప్రాజెక్టు కు ఒక పైసా కూడా నిధులు ఇవ్వలేదు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపిల ను గత పాలకులు అర్థం లేకుండా చేశారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేను మొదటి ప్రాధాన్యత గా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేసే కార్యక్రమం మొదలుపెట్టాను.మహిళలంటేనే ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మిలుగా కొలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను మహాలక్ష్మి లుగా తీర్చిదిద్దుతామని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ హామీలను ఇచ్చింది. అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తున్నాము.ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 400 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లిస్తున్నది.మధిర నియోజకవర్గం లోని 238 గ్రామ సంఘాలు 5884 స్వయం సహాయక సంఘాల గ్రూపులు, 61,409 మంది సభ్యులు ఏదో ఒక వ్యాపారం చేసే విధంగా వడ్డీ లేని రుణాలను ఇచ్చి ఆర్థికంగా నిలబెట్టడానికి ప్రజా ప్రభుత్వం తోడ్పాటును అందిస్తున్నది.

# మాటిచ్చారు... నెరవేర్చాడు

## సీఎం రేవంత్ నిర్ణయం భేష్

## కులగణనకై జీవో నంబర్ 18 జారీపట్ల బిసి జెఎసి హర్షం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ బీసీ భవన్ ఆవరణలో శనివారం బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంటు సైదులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ల ముందు 42 శాతం బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామని మాట ఇచ్చిన ప్రకారం సమగ్ర కులగణనను చేపట్టే విధంగా జీఓ జారీ చేసినందుకు యావది బీసీ సమాజం హర్షం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జిఓ నంబర్ 18 ను విడుదల చేసిందన్నారు.సమగ్ర కులగణనను ప్రణాళిక శాఖ ( ప్లానింగ్ డిపార్టుమెంట్ ) ద్వారా 60 రోజుల్లో చేపట్టాలని జీఓలో స్పష్టంగా పేర్కొంది.లి కులగణనపై జీఓ విడుదల కావడం పట్ల బిసి సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు సత్యం, రాపోలు పరమేష్, కోళ్ల సైదులు, దాసరాజు జయరాజు, తోట వెంకటేశ్వర్లు, అమృతం, రవి యాదవ్ చారి పాల్గొన్నారు..



# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## రాయపర్తి దసరా వేడుకలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

విజయదశమి ప్రతి ఒక్కరికి సకల విజయాలను సిద్ధింప చేయాలని, ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లి విరవాలని కోరుకుంటూన్నానని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆమె ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మస్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయదశమిగా దసర పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, దసరా రోజు శుభ సూచికగా పాలపిట్టను దర్శించి



పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు అనతి కాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రం ముందంజలో నిలిచిందని, ప్రజా ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శమన్నారు విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె అన్నారు. మండల కేంద్రంలో పట్టణ ప్రజల ఆహ్వానం మేరకు విజయదశమి పర్వదిన వేడుకల్లో భాగంగా శ్రీ రామచంద్రుని ఆలయంలో ప్రతిష్టించిన శక్తి స్వరూపిణి శ్రీ దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని,భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంతుల్లకు సత్కారం

## స్కూల్ అసిస్టెంట్ లుగా నియమితులైన యువతులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



ఇటీవల విడుదలైన డిఎస్సి -2024 ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణం 28వ వార్డు కు చెందిన యాద కృష్ణవేణి, జైమిని సాయి కీర్తన స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఉత్తీర్ణులై నియమించబడ్డారు. వారిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజి మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 28వ వార్డు కౌన్సిలర్ సాదేఖ బేగం ఖాదర్ బాయ్ కార్యక్రమంలో ఎంఎన్ఆర్, సాగర్, అశోక్, శ్రీదేవి పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# హర్యానా హెచ్చరిక, కాశ్మీర దీపకళిక



రెండు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాలతో దేశంలో రాజకీయ చర్చను కొత్త మలుపు తిప్పినట్టు కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ హంగామా చేసి దెబ్బతిన్న బిజెపి హర్యానాలో మాత్రం దాన్ని సాధించగలిగింది. ఎగ్జిట్ పోల్స్, సర్వేల ఫలితాలు, కాంగ్రెస్ అంచనాలు ఆశలు దారుణంగా విఫలమైనాయి. మీరు సక్రమంగా పనిచేసి వుంటే విజయం దక్కేదని, మీ స్వప్రయోజనాలే పరమార్థంగా మన పార్టీని దెబ్బ తీశారని రాహుల్ గాంధీ ఆగ్రహిం చారంటే వారి పరిస్థితి అర్థమవుతుంది. జమ్ము కాశ్మీర్ 370 అధికరణం రద్దు ద్వారా దేశమంతా విజయం సాధించాలనుకున్న బిజెపి అక్కడే అనుకున్న లక్ష్యం సాధించలేకపోగా నేషనల్ కాన్ఫరెన్స్ చాలా కాలం తర్వాత మళ్లీ అధికారంలోకి వస్తున్నది. ఒమర్ అబ్దుల్లా మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపడతారని ఆ పార్టీ సీనియర్ నేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. బిజెపి జమ్మూలో పూర్తి ఫలితాలు సాధించిందనే ప్రచారం కూడా జోరుగానే నడుస్తున్నది. ఇంకోవైపున బిజెపి ఎన్నికల విజయాలు సాధించే యంత్రంగా పని చేస్తుందనీ దాని వ్యూహాలు అమోఘమనీ మోడియాలో భజన కీర్తనలు వినిపిస్తు న్నాయి. కేంద్ర ఎన్‌డిఎ కూటమి పాలనలోనే వున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్యానా గెలుపును కీర్తించడంతో పాటు జమిలి ఎన్నికలు కూడా మంచిదని ప్రకటించారు. తిరుపతి లడ్డూ వివాదం హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల కోణంలో ముందుకు తెచ్చారనే విమర్శ తన సంపాదకీయంలో ప్రస్తావించిన హిందూ పత్రిక ఇప్పుడు దాన్ని మతతత్వ రాజకీయాల వైపు మరల్చవద్దని మరోసారి హితవు పలికింది. ఎ.పి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వంటి వారు బిజెపిని మించి సనాతన ధర్మం, హిందూత్వ వాదనలతో చెలరేగిపోవడానికి కారణాలేమిటని జాతీయ మీడియాలో ఎడతెగని చర్చ సాగుతున్నది. విజయదశమి ముంగిట్లో దేశ రాజకీయ ముఖచిత్రం ఇది. దేశానికి వ్యతిరేకంగా జరిగే కుట్రలకు కాంగ్రెస్ సహకరిస్తున్నదని హర్యానా విజయోత్సవ సభలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్య బిజెపి తదుపరి ప్రచారాలు ఎలా వుంటాయో చెబుతున్నది. దీంతోపాటుగానే వామపక్షాలు, ఇతర లౌకిక పార్టీలపైన బిజెపి హర్యానా ఫలితాల ప్రభావం వెనువెంటనే జరిగే మహారాష్ట్ర ఎన్నికలపై ఎలా పడుతుందనే రకరకాల అంచనాలు వినిపిస్తున్నాయి. మహారాష్ట్రలో 'ఇండియా' వేదిక కీలక పార్టీ అయిన ఉద్ధవ్ థాకరే శివసేన ఎం.పి సంజరు రౌత్ కాంగ్రెస్ అహంభావం గురించి అందరికన్నా తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం యాదృచ్ఛికం కాదు. హర్యానాలో కాంగ్రెస్ ఓటమి ప్రధానంగా స్వయంకృతాపరాధమన్నది రాహుల్ గాంధీ మాటల్లోనే స్పష్టమవుతున్న విషయం. మిగిలిన నేతలను పక్కన పెట్టి కేవలం భూపేందర్ హుడానే ఏకైక అధిపతిగా పోటీ పడాలనుకోవడం ఆ పార్టీ మొదటి తప్పిదం. తెలంగాణలో రేవంత్ రెడ్డి, కర్ణాటకలో డి.కె.శివకుమార్ వంటి గట్టి నేతలపై ఆధారపడటం వల్లనే గెలిచామని కాంగ్రెస్ అధిష్టానం వ్యూహకర్తలు భావించడం ఇందుకు కారణమని చెబుతున్నారు. అధిష్టానం చుట్టూ తిరుగుతూ అంతర్గత కలహాలలో మునిగి తేలడం అనే జాడ్యం ఆ పార్టీని ఇంకా వదిలిపెట్టలేదు. బిజెపి మతతత్వ వ్యూహాలనూ కులాలవారీ ఎత్తుగడలను గట్టిగా ఢకొనడంలోనూ కాంగ్రెస్ పెద్దగా ఆసక్తి చూపలేదు. ఇందుకు తగినట్టే ప్రాంతీయ పార్టీలూ చీలిక వర్గాలు తమ మనుగడ కోసం కాంగ్రెస్, బిజెపి ల మధ్య దాగుడు మూతలాడే లక్షణాన్ని కొనసాగి స్తున్నాయి. ఇవన్నీ హర్యానా ఫలితాలపై ప్రభావం చూపించాయి. మతాన్ని రెచ్చగొట్టడంతో పాటు సామదానభేద దండోపాయాలతో అధికారంలోకి రావాలనే బిజెపి వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇవే అవరోధాలుగా మారుతున్నాయి. జాట్ ఆధిపత్య వర్గాలకు ప్రతిబింబమైన హుడానే నమ్ముకోవడంతో ఇతర తరగతుల వారు దూరమైనారని ఇప్పుడు ప్రతివారూ గుర్తిస్తున్నారు. అంతేగాక ఆయననే ఏక బిందువుగా చేసుకోవడంతో మిగిలిన కీలక నేతలు, వర్గాలు దూరమైనాయి. లోక్‌సభ ఎన్నికల నాటికీ శాసనసభ ఎన్నికలకూ మధ్య కాంగ్రెస్ ఓట్లలో వచ్చిన తేడా ఆశ్చర్యం కలిగించేంత వుందంటే ఇవన్నీ కారణాలే.

హర్యానా ఫలితాల విశేషాలు

హర్యానా ఎన్నికల ఫలితాలపై అనేక వ్యాఖ్యలు వెలువడ్డాయి గానీ లోక్‌సభ ఎన్నికల నాటికీ ఇప్పటికి ఇంతలోనే వచ్చిన తేడా నిజంగా దిగ్భ్రాంతి కలిగిస్తుంది. కనీసం 36 అసెంబ్లీ విభాగాల్లో దాని ఓట్లు అప్పటికంటే ఒకో చోట పదివేలకు పైగా పడిపోయాయి. 18 స్థానాల్లోనైతే ఏకంగా 20 వేల చొప్పున తగ్గాయి. 28 నియోజక వర్గాలలో అయిదో వంతు ఓట్లు తగ్గిపోయాయి. మరీ ముఖ్యంగా హుడా కుటుంబ నియోజకవర్గమైన రోహ్తక్ లోక్‌సభ స్థానంలోని తొమ్మిది అసెంబ్లీ సీట్లలో అప్పుడు 7.83 లక్షల ఓట్లు వస్తే ఇప్పుడు కేవలం 5.93 లక్షలు వచ్చాయి. అంటే దాదాపు రెండు లక్షల ఓట్లు తగ్గిపోయాయి. నిజానికి హర్యానా వరకూ లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే శాసనసభలో కాంగ్రెస్ పుంజుకోవడమే గత రెండుసార్లు జరిగింది. ఇప్పుడు అది తారుమారైంది. పార్టీలో ముఠా తగవుల వల్ల, టికెట్టు రాని వారు పోటీ అభ్యర్థులుగా వుండటం లేదా ఓట్లు మరోవైపు మరలించడం వల్ల ఇలా జరిగిందని భావించక తప్పదు. అసలు అభ్యర్థుల కంటే రెబల్ కే చాలా ఎక్కువ ఓట్లు వచ్చిన సీట్లు కూడా వున్నాయి. బిజెపి ఓటింగు పెద్దగా పెరిగింది లేదు గానీ సీట్లు విపరీతంగా పెరిగాయి. కాంగ్రెస్ ఓటింగు ఊహించలేనంతగా పడిపోయింది. 2014లో అత్యధికంగా వచ్చిన దాన్ని మించి బిజెపికి 48 స్థానాలు రాగా కాంగ్రెస్‌కు 37 వచ్చాయి. ఐఎన్ఎల్‌డికి రెండు, ముగ్గురు స్వతంత్రులు కూడా గెలిచారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

**ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !**

**నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందనవిశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ**

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే,

# అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం..

చిరుధాన్యాలు.. సిరిధాన్యాలుగా పిలువబడే మిల్లెట్స్ పూర్వకాలం నుంచి మన దేశంలో ప్రధాన ఆహారపంటగా ఉండేది. ప్రస్తుతం వరి, గోధుమ, ఇతర ఫాస్ట్‌ఫుడ్స్ జనజీవన సరళితో మమేకమయ్యాయి. కంటికింపుగా పిల్లలను, పెద్దలను ఆకర్షిస్తున్న ఫాస్ట్‌ఫుడ్స్ లాంటి ఆహార పదార్థాలు జిహ్వచాపల్యాన్ని తీర్చడం తప్ప ఆరోగ్యహేతువులు కావు. కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి రోగ నిరోధక శక్తి అవసరం. అన్ని తరగతుల ప్రజలకు పౌష్టికాహారం అందించాల్సిన అగత్యం ఏర్పడింది. వీటన్నింటి దృష్ట్యా మన ప్రభుత్వం 2023ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించింది.ఐదు వేల సంవత్సరాల క్రితం నుంచి భారత ఉపఖండంలో చిరుధాన్యాలు పండించబడుతున్నాయని సూచించడానికి పాలియోంటలాజికల్ ఆధారాలున్నాయి. గడ్డి కుటుంబానికి చెందినవి చిరుధాన్యాలు. ఏడాదంతా ఉష్ణమండల వాతావరణంలో పెరిగే తృణధాన్యాలు. తక్కువ నీటి సౌకర్యంతో, అతి తక్కువ కాలంలోనే పంట కోతకు వచ్చి, దిగుబడిని ఇస్తాయి. సైజులో చిన్నవే కానీ పోషకాలు మెండుగా ఉంటాయి. కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫైబర్, అమైనో ఆమ్లాలు, వివిధ రకాల ఖనిజాలను కలిగి ఉంటాయి. రాగులు (ఫింగర్ మిల్లెట్), జొన్నలు (జోవర్), బజ్రా (పెర్ల్ మిల్లెట్), ఊదలు, కొర్రలు, అండుకొర్రలు, ప్రోసో (చీనా), కోడో (కొడ్రా, అరికెలు), ఫాక్స్ టెయిల్ (కంగ్ని/కొర్ర), బార్న్యార్డ్ (వరై, సావా), లిటిల్ మిల్లెట్ (కుట్కి) మనదేశంలో పండించే మిల్లెట్లు.

**ఆకుపచ్చ విప్లవం..**

ఎమ్ఎస్ స్వామినాథన్ ఆధ్వర్యంలో (1960) వచ్చిన గ్రీన్ రివల్యూషన్ దశాబ్ద కాలం మనగలిగింది. తద్వారా భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే గోధుమ, వరి లాంటి రకరకాల విత్తనాలు వ్యవసాయంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గ్రీన్ రివల్యూషన్ నేపథ్యంలో యాంత్రిక వ్యవసాయ ఉపకరణాలు, నీటి సౌకర్యం, పురుగుమందులు, ఎరువులు అభివృద్ధి రూపంలో వినియోగంలోకి వచ్చాయి. వ్యవసాయం ఆధునిక పారిశ్రామిక వ్యవస్థగా మారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది. వాణిజ్య, వ్యాపార ధోరణిలో క్రమంగా వరి, గోధుమ ప్రాముఖ్యత పెరిగి, మిల్లెట్స్ ఉనికి మరుగున పడిపోయింది.

**మినుకు మినుకు..**

వర్షాధార, సారవంతం కాని భూముల్లో ఆహార పంటలుగా చెలామణి అవుతున్న వరి, గోధుమ, మొక్కజొన్న లాంటివి పండించలేము. దాంతో ఆయా భూముల్లో ఇప్పటికీ మిల్లెట్స్ సాగు మినుకు మినుకు మంటోంది. అంటే పాక్షిక ఉష్ణమండల ప్రాంతాలలో సాగు చేస్తున్నారు. ప్రధాన ఆహార ధాన్యాలలో కంటే వీటిలో పోషకాలు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఆరోగ్య భద్రతనిస్తాయి. అంతేకాక తీవ్రమైన వాతావరణ అననుకూల పరిస్థితులను తట్టుకునే శక్తి ఈ మిల్లెట్స్‌కు ఉంది. పర్యావరణ అభివృద్ధికి తోడ్పడతాయి.

**ఐరాసకు భారత్ ప్రతిపాదన..**

దేశీయంగానే కాక ప్రపంచ వ్యాపితంగా ఈ అవగాహనను కల్పించడానికి, ప్రజలకు పోషకాహారాన్ని అందించడానికి, మన ప్రభుత్వం 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించింది. భారతదేశ ప్రతిపాదనకు 72 దేశాలు మద్దతు ఇచ్చాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. ఈ థీమ్ ఆహార భద్రత, పోషకాహార పెంపుదల, స్థిరమైన వ్యవసాయం అనే విషయాలను ప్రముఖంగా తీసుకుంది.

రిఫైన్డ్ డైట్ కల్చర్‌కు ప్రత్యామ్నాయంగా..

మారిన జీవనశైలితో ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పుడిప్పుడే ప్రజల్లో చైతన్యం పెరిగి, 'రిఫైన్డ్ డైట్ కల్చర్'కు ప్రత్యామ్నాయంగా పోషకాలు అధికంగా ఉండే మిల్లెట్స్‌ను స్వీకరించే స్థితిలో ఆలోచిస్తున్నారు. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ప్రజలు రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి మిల్లెట్స్ వినియోగంపై దృష్టి పెడుతున్నారు. ప్రకృతి ప్రేమికులు ప్రజల్లో మీడియా ద్వారా వీటిపై అవగాహన కల్పిస్తున్నారు.

**పోషకాలు మెండు..**

మిల్లెట్ల ఉత్పత్తి, వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో మన ప్రభుత్వం 2018 ఏప్రిల్‌లో మినుములను న్యూట్రి–తణధాన్యాలుగా ప్రకటించింది. వాటిలో జొన్న (జోవర్), పెరల్ మిల్లెట్ (బజ్రా), ఫింగర్ మిల్లెట్ (రాగి/మాండువా) మైనర్ మిల్లెట్‌బీ ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కంగని/కాకున్), ప్రోసో మిల్లెట్ (చీనా), కోడో మిల్లెట్ (కోడో), బార్న్యార్డ్ మిల్లెట్ (సావా/సన్వా/ జంగోరా), లిటిల్ మిల్లెట్ (కుట్కి)లు కూడా ఉన్నాయి.

**నాబార్డ్ ప్రమేయం..**

గ్రామీణస్థాయిలో వ్యవసాయం, చిన్న తరహా, కుటీర పరిశ్రమలు, హస్తకళలు, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో జాతీయ అభివద్ధి బ్యాంకుగా బాధ్యత వహించే నాబార్డ్ కూడా ఈ థీమ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించింది.



# పోలవరం పునరావాసానికి నిధులివ్వరు

**గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు**

**రెండేళ్లుగా రూ.184 కోట్లు బకాయి**

**అమరావతి :**

పోలవరం ప్రాజెక్టులో సహాయ పునరావాస పనులకు కష్టాలు తీరడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాక చిన్నచిన్న కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత రెండేళ్లుగా ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తులు చేసుకున్నా నిధులు విడుదల కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా తమకు రావాల్సిన నిధులపై ఆర్థికశాఖకు మొరపెట్టుకుంటూ సుదీర్ఘ లేఖ రాశారు. పనులు చేసేందుకు తీసుకున్న రుణాలతో కష్టాల్లోకి చేరుకుంటున్నామని, వాటిని తీర్చలేక సతమతమవుతున్నామని వారు చెబుతున్నారు. పునరావాస కేంద్రాల పనులకు 2022 ఆగస్టు నుంచిప నిధులు విడుదల కావడం లేదు. మొత్తం రూ.184 కోట్ల వరకు తమకు రావాల్సి ఉందని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. 2015-16 నాటి ధరల ప మేరకే ఇప్పటికీ పనులు చేస్తున్నామని, నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోయినా కొత్త రేట్లు అమలు కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్నుంచి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో సవరణలు లేకపోవడంతో ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వారు లేఖలో పేర్కొన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత ఇదే పరిస్థితి కొనసాగడం ఆందోళన కలిగిస్తోందని వారు వాపోతున్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఇంగ్లండ్ చారిత్రక విజయం

## ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన పాక్

## మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ముందంజ



**ముల్తాన్: అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లండ్ చారిత్రక విజయంతో కదంతొక్కింది. పాకిస్థాన్‌తో తొలి టెస్టులో ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. పరుగుల వరద పారిన ముల్తాన్ పిచ్‌పై ఇంగ్లిష్ జట్టు అన్నింటా ఆధిపత్యం ప్రదర్శించింది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన పాక్..220 పరుగులకు పరిమితమైంది. ఓవర్‌నైట్ బ్యాటర్లు సల్మాన్ అలీ ఆగా(63), ఆమెర్ జమాల్(55 నాటౌట్) అర్ధసెంచరీలతో పోరాడే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. వీరిద్దరు ఇంగ్లండ్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ విజయాన్ని ఆలస్యం చేసే ప్రయత్నం చేశారు. ఏడో వికెట్‌కు సల్మాన్, జమాల్ కలిసి 109 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే స్పిన్నర్ జాక్ లీచ్(4/30) విజృంభణతో పాక్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి తొలి సెషన్‌లో మ్యాచ్‌ను ఇంగ్లండ్‌కు అప్పగించేసింది. లీచ్‌కు తోడు అట్కిన్సన్(2/46), జాక్ లీచ్(2/30) రాణించడంతో ఇంగ్లండ్ గెలుపు సులువైంది.

# హాలీవుడ్ యాక్టర్‌లా ధోనీ.. తలా కొత్త హెయిర్ స్టైల్ చూశారా..?

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేక పరిచం అక్కర్లేదు. తన ఆటతీరుతో పాటు సింప్లిసిటీతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సొంతం చేసుకున్నాడు. ఆయన ఫ్యాన్ ఫాలోయింగ్ వేరే లెవల్ అని చెప్పొచ్చు. ఇక ధోనీ హెయిర్ స్టైల్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ధోనీ ఎప్పుడూ డిఫరెంట్ హెయిర్ స్టైల్స్‌తో అభిమానుల్ని ఖుషీ చేస్తుంటాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో లాంగ్ హెయిర్‌తో ఉన్న ధోనీ.. ఇప్పుడు కొత్త లుక్‌లోకి మారిపోయాడు. హెయిర్ మొత్తం కట్ చేసి యంగ్ లుక్‌లో దర్శనమిస్తున్నాడు. చాలా స్టైలిష్ లుక్‌తో అట్రాక్ట్ చేస్తున్నాడు. అచ్చం హాలీవుడ్ యాక్టర్‌లా కనిపిస్తున్నాడు. ధోనీ కొత్త లుక్‌కు సంబంధించిన ఫొటోలను ప్రముఖ హెయిర్ స్టయిలిస్ట్ ఆలిమ్ హకిమ్ తన ఇన్‌స్టాలో అప్‌లోడ్ చేశాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన ఫ్యాన్స్ 'హాలీవుడ్ హీరోలా ఉన్నావ్..', 'లుక్ అదిరిపోయింది..' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మైదానంలో



తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్న ధోనీ.. ప్రస్తుతం క్రికెట్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. కేవలం ఐపీఎల్ సీజన్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఆడుతున్నారు. ఐపీఎల్ మినహా మిగతా టైమ్‌లో తన విలువైన సమయాన్ని ఫ్యామిలీ, ఫ్రెండ్స్ కోసం కేటాయిస్తుంటారు. ఇక ధోనీ నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటున్నారు.

# మనన్ అజేయ సెంచరీ

## గుజరాత్ తొలి ఇన్నింగ్ 334/8, హైదరాబాద్‌తో

### రంజీ పోరు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: స్థానిక జింఖాన మైదానం వేదికగా హైదరాబాద్, గుజరాత్ మధ్య గ్రూపు-బీ రంజీ పోరు ఆసక్తికరంగా సాగుతున్నది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుజరాత్ తొలిరోజు ఆట ముగిసే సరికి 8 వికెట్లు కోల్పోయి 334 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్ల ధాటికి 98 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయిన గుజరాత్‌ను మనన్ హింగ్రిజా (174 నాటౌట్), ఉర్విల్ పటేల్ (60) ఒడ్డున పడేశారు. త్యాగరాజన్(2/62) బౌలింగ్‌లో ఉర్విల్ ఔట్‌తో ఆరో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. మనన్‌తో పాటు రింకేశ్ (24) క్రీజులో ఉన్నారు. సీవీ మిలింద్ (3/51), నిశాంత్ (2/46) రాణించారు.



# పారిశ్రామిక రంగానికి బీటలు

## ఆగస్టులో మైనస్ 0.1 శాతానికి పడిపోయిన వృద్ధి

## రెండేండ్ల తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి..

## దెబ్బతీసిన గనులు, విద్యుత్ రంగాలు

**పారిశ్రామిక ప్రగతి ప్రతికూలానికి పడిపోవడం ఇది తాత్కాలికమే. గనులు, విద్యుత్, రిటైల్ రంగాల్లో నెలకొన్న మందకొడి పరిస్థితుల కారణంగానే ఆగస్టులో ఐఐపీ గణాంకాలు మైనస్‌లోకి జారుకున్నాయి. అత్యధిక వర్షాలు కురియడం కూడా ఉత్పత్తి రంగంపై పడింది. అయినా ప్రస్తుత నెలలో పారిశ్రామిక రంగం మళ్లీ పుంజుకొని 3-5 శాతం మధ్యలో వృద్ధిని సాధించవచ్చు.**

న్యూఢిల్లీ, దేశీయ పారిశ్రామిక రంగం పడకేసింది. నరేంద్ర మోదీ మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడానికి తీసుకుంటున్న చర్యలు ఉత్తవేనని తేలిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మోదీ చెబుతున్న మాటలకు, గణాంకాలకు పొంతనే లేకుండా పోతున్నది. మొన్నటికి మొన్న కీలక రంగాలు పాతాళంలోకి పడిపోగా..ఇప్పుడు పారిశ్రామిక రంగ సూచీలు అట్టడుకు పడిపోయింది.ఆగస్టు నెలకుగాను పారిశ్రామిక గణాంకాలు మైనస్ 0.1 శాతానికి జారుకున్నది. రెండేండ్ల తర్వాత ప్రతికూలానికి పడిపోవడం ప్రమాద ఘంటికల్ని మోగిస్తున్నాయి. గనులు, విద్యుత్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతోపాటు తయారీ రంగం కూడా అంతంత మాత్రంగానే ఉండటం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపాయని కేంద్ర గణాంకాల శాఖ శుక్రవారం విడుదల నివేదికలో వెల్లడించింది. మరోవైపు, జూలై పారిశ్రామిక ప్రగతి గణాంకాలను 4.8 శాతానికి బదులు 4.7 శాతానికి తగ్గించింది.

### ఒక్క నెలలోనే తారుమారు..

టాప్‌గేర్‌లో దూసుకుపోయిన పారిశ్రామిక రంగానికి బ్రేక్‌లు పడ్డాయి. జూలై నెలలో 4.7 శాతంగా నమోదైన పారిశ్రామిక ప్రగతి ఆ మరుసటి నెలలోనే మైనస్‌లోకి పడిపోవడం విశేషం. గత నెలలో -0.1 శాతంగా నమోదైంది. ఏడాది క్రితం ఇదే నెలలో 10.9 శాతంగా నమోదైంది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో ఐఐపీ రేటు 4.2 శాతంగా నమోదైంది. గనులు, తయారీ, విద్యుత్ రంగాలు పడకేయడంతో మొత్తం పారిశ్రామిక రంగంపై పడింది.గత నెలలో దేశవ్యాప్తంగా అత్యధికంగా వర్షాలు కురియడంతో గనుల రంగంలో వృద్ధి మైనస్ 4.3 శాతానికి పడిపోయినట్లు గణాంకాల శాఖ వెల్లడించింది. చివరి సారిగా అక్టోబర్ 2022లో -4.1 శాతానికి పడిపోయిన పారిశ్రామిక రంగం మళ్లీ ఇప్పుడే రుణాత్మకానికి జారుకోవడం. అలాగే క్యాపిటల్ విభాగం కూడా 13.1 శాతం నుంచి 0.7 శాతానికి పడిపోయిందని తెలిపింది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ ఉత్పాదకత కూడా 9.9 శాతం నుంచి మైనస్ 4.5 శాతానికి జారుకున్నది. కానీ, కన్స్యూమర్ డ్యూరబుల్ ఉత్పత్తుల విభాగం మాత్రం 5.2 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. క్రితం ఏడాది ఇది 6 శాతంగా ఉన్నది.

### మౌలికం మేలు

ఇతర రంగాలతో పోలిస్తే మౌలిక సదుపాయాల రంగం ఆశాజనక పనితీరు కనబరిచింది. గత నెలకుగాను మౌలిక సదుపాయాలు/నిర్మాణ రంగం 1.9 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. ఏడాది క్రితం 15.7 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినప్పటికీ కొంతలో కొంత మెరుగైన పనితీరు కనబరిచింది. అలాగే ప్రాథమిక వస్తువులు కూడా -2.6 శాతానికి పడిపోయాయి. క్రితం ఏడాది ఇది 10 శాతానికి పైగా నమోదైంది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడటంతోపాటు పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కూడా ప్రభావం చూపుతున్నాయి.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# 1400 కోట్ల జీఎస్టీ ఎగవేతపై నోటీసులు

**హైదరాబాద్,**

రూ.1,400 కోట్ల జీఎస్టీ ఎగవేతపై కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ మాజీ కమిషనర్ టీకే శ్రీదేవి నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ దూకుడు పెంచింది. ఈ జీఎస్టీ ఎగవేతపై శుక్రవారం 17 సంస్థలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఈ జీఎస్టీ కుంభకోణంలో మొత్తం 75 కంపెనీలపై పోలీసులు అభియోగాలు నమోదు చేయగా, వీటిలో పన్నులు ఎగవేసిన 17 సంస్థలకు తాజాగా నోటీసులు జారీ చేశారు.ఇందులో ఏడుకొండలు లేబర్ కాంట్రాక్టర్ కో-ఆపరేటివ్ సొసైటీ కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సంస్థ వాణిజ్య శాఖకు రూ.7.66 లక్షలు ఎగవేసినట్లు నోటీసులో పేర్కొన్నది. జూలై 1, 2017లో ఏడుకొండలు రిజిస్టర్ అవగా, మార్చి 20, 2023న తన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకున్నది. ఈ మధ్యకాలంలో జీఎస్టీ రిటర్న్ దాఖలు చేయడంలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. కాగా, ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఈ స్కామ్‌పై దృష్టి సారించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.



# మళ్లీ పెరుగుతున్న కోవిడ్ కేసులు : నలుగురు మృతి



**న్యూఢిల్లీ :**

దేశవ్యాప్తంగా మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 752 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఇక శుక్రవారం ఒక్కరోజే కరోనా వల్ల నలుగురు మృతి చెందారు. నిన్నటి కంటే ఈరోజుకి 423 యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రాలలోనే యాక్టివ్ కేసులు పెరిగాయి. కేరళలో 266, కర్ణాటకలో 66 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో శనివారానికి ప్రస్తుతం దేశంలో 3,420 యాక్టివ్ కేసులున్నాయని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. కాగా భారత్‌లో జెఎన్.1 సబ్ వేరియంట్ వ్యాప్తి పెరుగుతుండడంతో ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోవాలో ఇప్పటివరకు 21 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో కరోనా కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో 2,872 యాక్టివ్ కేసులు ఉన్నాయి. గడచిన 24 గంటల్లో 565 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది.

# నేటి నుంచి నంది నాటకోత్సవాలు

## గుంటూరు విజ్ఞాన మందిరంలో ఏర్పాట్లు

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర స్థాయి నంది నాటకోత్సవాలు శనివారం నుంచి గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వారం పాటు జరగనున్నాయి. 73 అవార్డుల కోసం 38 నాటక సమాజాలు 1200 మంది నటీనటులు పోటీపడనున్నారు. ఈ ఉత్సవాలను మంత్రి చెన్నుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రారంభించనున్నారు. నాటక ప్రదర్శనలు పరిశీలించి వాటికి స్వర్ణ, రజత, కాంస్య నందుల విజేతలను ఎంపిక చేయడానికి 15 మంది న్యాయ నిర్ణేతలు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 11 గం. 'శ్రీ కాళహస్తీశ్వర మహత్యం' (పద్య నాటకం), మధ్యాహ్నం 2.30కు 'ఎర్ర కలువ', సాయంత్రం ఐదుగంటలకు 'నాన్నా%శా% నేనొచ్చేస్తా%శా%', 6 .30కు శ్రీ రామ భక్త తులసీ దాసు (పద్య నాటకం) ప్రదర్శించనున్నారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లు జరగనున్నాయి. నంది నాటకోత్సవాల సందర్భంగా గుంటూరు కలెక్టరేట్‌లో ఎన్‌టిఆర్ రంగస్థల పురస్కారం, డాక్టర్ వైఎస్ఆర్ రంగస్థల పురస్కారానికి విజేతల ఎంపిక కోసం మొత్తం 27 మంది న్యాయనిర్ణేతలు సమావేశమై విజేతలను ఎంపిక చేశారు. ఎన్‌టిఆర్ రంగస్థల అవార్డు 2022 సంవత్సరానికి డా. మీగడ రామలింగ స్వామిని, డా. వైఎస్ఆర్ అవార్డు 2023 సంవత్సరానికి కాకినాడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ ఎంపిక అయినట్టు ఫిలిం డెవలప్‌మెం ట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి శుక్రవారం రాత్రి మీడియాకు వెల్లడించారు.

# క్యాబేజీ ఉత్పరివర్తనంలో పరివర్తనమా..!

క్యాబేజీ మొక్క డిఎన్ఏలోని ఒక చిన్న భాగాన్ని తొలగించడం ద్వారా తెగుళ్ళు రాకుండా పంట దిగుబడిని పెంచవచ్చని, ఇటీవల పరిశోధకులు వెల్లడించారు. బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన స్టేట్ కీ లేబొరేటరీ ఆఫ్ వెజిటబుల్ బయోబ్రీడింగ్ పరిశోధకుల ఫలితం విస్తారమైన పంటకు నాంది పలికింది. ఇప్పుడు మనం చూస్తున్న బిటి విత్తనాల కారణంగా మనకెదురవుతున్న నష్టం వీటి ద్వారా ఉండదని శాస్త్రవేత్తలు హామీ ఇస్తున్నారు. మరి అదేమిటో తెలుసుకుందాం. మన దేశంలో పూర్వం నుంచి సాంప్రదాయ వ్యవసాయం ఆనవాయితీ. అంటే పంట దిగుబడిలోంచి కొన్ని విత్తనాలను మరుసటి సంవత్సరం పంటకోసం దాచుకుని వాడుకోవటమే. కానీ 2002 నుంచి బిటి విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందనే ఆశతో రైతు బిటి విత్తనాలనాశ్రయించడంతో ఇప్పుడు వ్యవసాయమే నిస్సారమైపోయింది. మరి ఇప్పుడు చెప్పేదీ హైబ్రిడు విత్తనాల గురించే కదా.. అంటే ఒక తేడా ఉంది అంటున్నారు నిపుణులు. బిటి విత్తనాలంటే విత్తనం లోపలికి టాక్సిన్ ప్రోటీన్‌ను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో పంట తయారైనప్పుడు కీటకాలు వాటిని తినలేవు. అయితే ఇప్పుడు ఈ బయో బ్రీడింగ్‌లో ఎలాంటి టాక్సిన్ మొక్కకు చేరదు. ఒక జన్యుభాగాన్ని తొలగించడం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చునన్నది ఈ ప్రయోగ ఫలితంగా చెబుతున్నారు పరిశోధకులు.



**న్యూక్లియోటైడ్ బేసెస్..**

డిఎన్ఏ అణువు రెండు పొడవాటి తంతువులను కలిగి ఉంటుంది. ప్రతి తంతువు న్యూక్లియోటైడ్ బేసెస్ అని పిలువబడే నాలుగు సమ్మేళనాలతో కూడి ఉంటుంది. అవి ఎడినిన్, సైటోసిన్, గ్వానైన్, థైమిన్‌లు. వీటిద్వారా ఏర్పడే రసాయన బంధాలను హైడ్రోజన్ బంధాలు అంటారు. ఎడినిన్, థైమిన్ ఒకతంతువుపై, గ్వానైన్, సైటోసిన్ బేస్‌పెయిర్స్ అంటాము. ఇవి డిఎన్ఏ తంతువులను విడిపోకుండా కలిపి ఉంచుతాయి.క్యాబేజీ మొక్క (బ్రాసికా ఒలేరేసియా) జన్యువు 18 క్రోమోజోమ్‌లు, 1.06 బిలియన్ బేస్-జతలను కలిగి ఉంటుంది. ప్రతి కణం ఒక్కొక్కటి రెండు చొప్పున తొమ్మిది జతలను కలిగి ఉంటుంది. రెండు క్రోమోజోమ్‌ల జతల్లో, ఒక క్రోమోజోమ్ పుప్పొడి నుండి వస్తుంది. ప్రతి క్రోమోజోమ్ జతలోని డిఎన్ఏ ఒకే విధమైన బేస్-జతల క్రమాన్ని కలిగి ఉంటుంది.

**హైబ్రిడైజేషన్..**

జతలోని క్రోమోజోమ్‌లలో ఒకదానిలో మాత్రమే ఉత్పరివర్తన జన్యువు ఉన్నట్లయితే, మొక్క పుప్పొడిని తయారుచేయదు. రెండు క్రోమోజోమ్‌లలో ఉంటేనే పుప్పొడి తయారై, పరివర్తన చెందుతుంది. అధిక సామర్థ్యం కలిగిన పురుష-స్టైరైల్ ఉత్పరివర్తన జన్యువుల ద్వారా హైబ్రీడ్ విత్తనాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో పుప్పొడి తయారయేటప్పుడు ప్రోటీన్ స్థాయి క్రమంగా ఉంటుంది. బేస్-పెయిర్‌ను తొలగించడం ద్వారా క్యాబేజీ పంటలో హైబ్రీడ్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఆ తొలగించిన జన్యువు పేరు వీర-షస1. ఈ జన్యువును జొఖీ ప్రోటీన్ బంధిస్తుంది. అలా బంధింపబడిన సమయంలో ప్రోటీన్ తయారు కాకపోయినా, పుప్పొడిని కప్పి ఉంచకపోయినా ఆ జన్యువు సామర్థ్యాన్ని కోల్పోతుంది. అంటే వంధ్యత్వం వస్తుంది. వీర-షస1 ప్రోటీన్ స్థాయి సమతుల్యంగా ఉంటే ఉత్పరివర్తన సక్రమంగా జరిగి పంట దిగుబడి అధికంగా ఉంటుంది.ఇవి సహజ ఫలదీకరణ ద్వారా ఏర్పడిన విత్తనాల కంటే బలమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఎందుకంటే కృత్రిమ ఫలదీకరణ లేదా హెటిరోసిస్ వలన త్వరగా, బలంగా పెరిగేందుకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయి. అయితే హైబ్రిడ్ మొక్కలు విత్తనాలనివ్వవు. సహజంగా ఫలదీకరణ చెంది, ఏర్పడిన విత్తనాలే మరల మొలకెత్తుతాయి. కానీ ఈ ఉత్పరివర్తన ద్వారా ఏర్పడిన విత్తనాలు వంధ్యత్వాన్ని పొందకుండా స్థిరంగా ఉంటాయని కొత్త అధ్యయనాలు వివరిస్తున్నాయి. అదే భవిష్యత్తులోనూ కొనసాగితే ఉత్పరివర్తన వంగడాల ద్వారా మంచి దిగుబడి పంటలను ఆశించగలం.

# సైన్స్ వైపు మళ్లిద్దాం..!

సైన్స్ అనేది నిత్యజీవితంలో ఒక భాగం. కానీ అది వాస్తవమని తెలిసినా.. మన ఆలోచనలు మాత్రం అశాస్త్రీయంగానే ఉంటాయి. ప్రతి మనిషి తనకు తెలియకుండానే సైన్సును ఆచరిస్తూనే ఉంటాడు. కానీ ఆ వైపుగానే మనం కొనసాగాలని చెబితే.. అంగీకరించేవారు తక్కువ. సైన్స్ లేనిదే జీవం లేదు. అందుకే ముందు పెద్దవాళ్లుగా మనం ఆ వైపు ఆలోచిస్తూ.. పిల్లల్ని సైన్స్ వైపు మళ్లించడం అవసరం.. ఆవశ్యం..నేడు మన చుట్టూ అనేక అశాస్త్రీయ ఆలోచనలు చుట్టుముట్టి ఉన్న తరుణంలో.. పిల్లల్ని సైన్స్ వైపు అడుగులు వేయించడం అవసరం. అందుకు ముందు పెద్దల ఆలోచనల్లో మార్పు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మనం మూఢ నమ్మకాల నుంచి బయటపడకుండా పిల్లల్ని ఆవైపు మళ్లించలేము.



**అపోహలు కల్పించొద్దు..**

లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు చెప్పడం అస్సలు చేయకూడదు. పిల్లలకు దెయ్యాల గురించి చిన్నప్పటి నుంచి కథల్లో చెప్తుంటాం. అవి లేవన్న వాస్తవం మనం ముందు అవగాహన చేసుకోవాలి. అలాంటి అభూత కల్పనల్ని వాస్తవమన్నట్లు చిత్రీకరించే భావజాలం పిల్లల్లో కలిగించవద్దు. అవి లేవనీ, కల్పన మాత్రమే అనేది చెప్పాలి. అలా చెప్పక పోతే పిల్లలు రాత్రివేళల్లో భయపడుతుంటారు. ఒంటరిగా బాత్రూమ్‌కి వెళ్లడానికీ వణికిపోతారు. అందులోనూ దెయ్యం అంటే తెల్లని దుస్తుల్లో ఉందని చెప్పడం మరింతగా అపోహలు కలిగించడమే. దీనివల్ల పిల్లలు చీకట్లో ఎవరైనా తెల్లని దుస్తుల్లో వస్తుంటే, దెయ్యమనే భ్రమపడతారు. అందుకే పిల్లలకు ఇలాంటి అపోహలు కల్పించవద్దు.

**అసత్యాలు చెప్పకండి..**

పిల్లలకు పిల్లి ఎదురైతే కీడు జరుగుతుందని, ఎవరైనా తుమ్మితే వెళ్లడం ఆగిపోవాలని.. అలా చేయకపోతే వెళ్లే పని అవ్వదని చెప్పడం సరికాదు. పిల్లిని చూడటానికి కీడు జరగడానికి ఎలాంటి సంబంధం లేదు. అలాంటి అసత్యాలు పిల్లలకు చెబితే పనులపై అలసత్వం ఏర్పడుతుంది. అలాగే తుమ్ము రావడానికి మనం వెళ్లేదానికీ పొంతనే లేదు. సమయానికి వెళ్లకపోతే పనులు జరగకపోవడం ఖాయం. అంతేగానీ తుమ్ములతో కూర్చుంటే అసలుకే పనికాదు. ఇలాంటివి పిల్లలకు చిన్నప్పటి నుంచి చెప్పడం వల్ల మూఢనమ్మకాలను నేర్పించినవారమవుతాం. గ్రహణాల గురించి కూడా పెద్దలం చాలా అపోహలకు లోనవుతుంటాం. అవే పిల్లలకు నేర్పిస్తూ ఉంటాం. ఇందులో సైన్స్ తెలుసుకుని, పిల్లలకు చెప్పండి.

**వక్రీకరణలు ఆపండి..**

పిల్లలకు ఈ రోజుల్లో మూరు?లు చెప్పే మాటల్ని పట్టుకుని వక్రీకరణలు వాస్తవంగా చెప్పకండి. అవి పక్కా వక్రీకరణలే. ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే జరిగిందనీ, విమానాలు కూడా అప్పుడే కనిపెట్టారనే మాటలన్నీ బూటకాలే. ప్రజల్ని పక్కదారి పట్టించేవిలాంటి అభూతకల్పనలను మీరూ నమ్మకండి.. పిల్లలకీ చెప్పకండి.. ఇలాంటి వక్రీకరణలను ఎండగట్టాలి.

**ప్రయోగాలకు నిలబడాలి..**

ఏదైనా ప్రయోగాలకు నిలబడాలి. నిరూపితం కానివి అబద్ధాలే. అందుకే మీరు నిర్ధారణకు రావాలన్నా.. ఎవరేమి చెప్పినా ప్రయోగానికి నిలిస్తేనే నమ్మండి. అదే విషయం పిల్లలకూ చెప్పండి. ఏదైనా చెప్పినప్పుడు అది ఎలాగో నిరూపించమని నిలదీయాలి. సైన్స్ ఎప్పుడూ పరిశోధనలతో తేటతెల్లం చేసినవే చెప్తుంది. భూమి ఏర్పడిన దగ్గర నుంచి.. ఆకాశం, నీరు అన్నీ మీకు తెలియకపోతే తెలియదని చెప్పండి. అంతేగానీ.. లేనిపోనివి కల్పించి చెప్పకండి. వర్షం ఎందుకు? ఎలా? ఎక్కడ నుంచి అంటే.. చాలామంది తల్లిదండ్రులు దేవుడు స్నానం చేస్తున్నాడనీ, మూత్రం పోసుకుంటున్నాడనీ కథలు చెప్తుంటారు. కానీ వర్షం ఎలా? ఎందుకు? ఎక్కడ నుంచి పడుతుందో తెలిసినా చెప్పరు. ఇదే పిల్లల్ని మూరు?లుగా, తెలియనివారిగా తయారుచేస్తుంది.మనిషి పుట్టుక కూడా ఎలా జరిగిందో మనకు తెలుసు. కానీ ఆ జీవ పరిణామక్రమాన్ని మాత్రం పిల్లలకు చెప్పం. దీనివల్ల పిల్లలు సైన్సు కన్నా.. ఇలాంటి అపోహల్నే నమ్ముతూ ఎదుగుతారు. కొందరు పిల్లల్ని చిన్నప్పటి నుంచి ప్రశ్నిస్తుంటారు. మన దగ్గర సరైన సమాధానం లేనప్పుడు.. వాళ్లను నోరుమూయిస్తుంటాం. అది సరికాదు. తెలియంది తెలుసుకుని చెప్పండి. తెలియకపోతే అది పిల్లల వద్ద ఒప్పుకోండి. అంతేగానీ.. విసుక్కుని వాళ్ల జిజ్ఞాసను అణచివేయొద్దు. శాస్త్రీయంగా ఆలోచిస్తేనే మానవుడు మొన్న చంద్రయాన్-3 వరకూ ఎదిగాడు. అంతరిక్షంలోకి వెళ్లగలిగాడు.

# కళ్లకు గంతలతో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసన



**మన్యం :**

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారంతో నాలుగో రోజుకు చేరింది. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా %శా% జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలుచేయాలని ఉద్యోగులంతా నినాదాలు చేశారు. మన్యంలో సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులంతా నల్లటి రిబ్బన్లతో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.

# 12వ రోజు కొనసాగుతోన్న అంగన్వాడీల నిరవధిక సమ్మె


**అమరావతి :**

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 12వ రోజుకు చేరుకుంది. కనీస వేతనం అమలు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కార్యక్రమాన్ని వివిధ రూపాలలో ఉద్రిక్త చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చెవిలో పూలు పెట్టుకొని పలుచోట్ల ధర్నా నిర్వహించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA









# జిగ్రాలో నీ నటన అమోఘం

## నువ్వు కేక..అలియాకు రష్మిక కితాబు

బాలీవుడ్ నటి అలియాభట్ పై నటి రష్మిక ప్రశంసల వర్షం కురిపించారు. యాక్టింగ్‌లో అలియా టాలెంట్, కథల ఎంపికను ఆమె మెచ్చుకున్నారు. విభిన్నమైన కథలను తరచూ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలియా భట్, వేదాంగ్ నటించిన 'జిగ్రా' చూశా. సినిమా అద్భుతంగా ఉంది. నటీనటులు, చిత్రబృందాన్ని గట్టిగా హత్తుకుని మెచ్చుకోకుండా ఉండలేకపోయా. అలియా.. నువ్వు మాకు దొరకడం ఓ వరం. నీ టాలెంట్‌ని చూసే అవకాశం మాకు ఇచ్చినందుకు థాంక్యూ. వేదాంగ్ నువ్వు మరెన్నో చిత్రాలు నటిస్తే చూడాలనుకుంటున్నా. రాహుల్.. నువ్వు నన్నెంతో సర్‌ప్రైజ్ చేశావు. నీకు, 'జిగ్రా'లో నువ్వు పోషించిన మత్తు పాత్రకు చాలా వ్యత్యాసం ఉంది. వాసన్ బాలా.. మేకింగ్ చాలా బాగుంది. ఇంకెన్నో విషయాలు చెప్పాలని ఉంది. చిత్రబృందం మొత్తానికి నా అభినందనలు అని రష్మిక రాసుకొచ్చారు. బాలీవుడ్ నటీనటులు అలియాభట్ , వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'జిగ్రా' యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మాత. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో ఇది సిద్ధమైంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. సినీ తారల కోసం ముంబయిలో 'జిగ్రా' స్పెషల్ షో వేశారు. దీనికి రష్మిక హాజరైన విషయం తెలిసిందే. ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేశారు. సినిమా విడుదల సందర్భంగా మహేశ్‌బాబు చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.





# దేవర-2 మరికొందరు బాలీవుడ్ స్టార్స్


ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దీంతో దీని సీక్వెల్‌కు సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సీక్వెల్‌లో మరికొందరు బాలీవుడ్ స్టార్స్ ఉండే అవకాశం ఉందన్నారు. ఇది జరుగుతుందో, లేదో నాకు తెలియదు కానీ.. 'దేవర2'లో రణ్‌వీర్ సింగ్, రణ్‌బీర్ కపూర్ ఉంటే బాగుంటుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. ఇది జరుగుతుందో, లేదో తెలియకుండా నేను ఎక్కువ వివరాలు పంచుకోకూడదు. తెలుగు, తమిళ ఇండస్ట్రీలకు చెందిన నటీనటుల పేర్లు చెబితే ఇప్పటినుంచే ఊహాగానాలు మొదలవుతాయి. 'దేవర2'లో అతిథి పాత్రలు కూడా ఉంటాయి. అవి సినిమాలో చాలా కీలకమైనవి. అతి త్వరలోనే వాటి వివరాలు ప్రకటిస్తాను అని కొరటాల శివ అన్నారు.'దేవర 2'పై కొరటాల ఎప్పటికప్పుడు అంచనాలు పెంచేస్తున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని ఇటీవల వెల్లడించారు. పార్ట్ 1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుందని చెప్పారు .ఎన్టీఆర్ కూడా ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. మొదటి భాగం విజయం సాధించడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. '

# స్వయంభూ సెట్‌లో.. ఆయుధపూజ

నిఖిల్ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'స్వయంభూ'. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. భారీ బ్జడెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా చిత్రబృందం దీనిని రూపొందిస్తోంది. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని తాజాగా ఈ సినిమా సెట్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. సినిమాలో ఉపయోగిస్తోన్న ఆయుధాలన్నింటికీ పూజ చేశారు. దీనికి సంబంధించిన స్పెషల్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. దసరా శుభాకాంక్షలు తెలియజేసింది.



# సీఎం చంద్రబాబును కలిసిన నటుడు చిరంజీవి



**హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని నటుడు చిరంజీవి శనివారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపి.. వరద సాయం చెక్కును ఏపీ సీఎం చంద్రబాబుకు చిరంజీవి అందజేశారు. సీఎంఆర్ఎఫ్‌కు చిరంజీవి రూ. కోటి విరాళం అందించారు. చిరంజీవి తరపున రూ. 50 లక్షల చెక్కును, రామ్‌చరణ్ తరపున రూ. 50 లక్షల చెక్కును చంద్రబాబుకు చిరంజీవి అందించారు. ఈ భేటీ హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో జరిగింది. ఇటీవలి వరదలకు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు చాలా ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. బుడమేరు ఉద్ధృతితో విజయవాడ నగరం ముంపునకు గురైంది. ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. వరద బాధితులకు ఆర్థిక సాయం అందిస్తుంది.

# సిరియాపై విరుచుకుపడుతున్న అమెరికా..

## ఐసీస్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా బాంబు దాడులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అగ్రరాజ్యం అమెరికా సిరియాపై విరుచుకుపడుతోంది. సిరియాలోని ఐసీస్ ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులు చేస్తోంది. శుక్రవారం నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా సిరియాపై దాడులకు పాల్పడినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అమెరికాతో పాటు దాని మిత్రదేశాలపై ఐసీస్ దాడులు చేసేందుకు కుట్ర చేస్తోందని అమెరికాకు కచ్చితమైన సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా అప్రమత్తమై.. ముందుగానే సిరియాలోని ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతుంది. ఇప్పటి వరకు చోటు చేసుకున్న దాడుల్లో సిరియాలోని సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదని అమెరికా తెలిపింది. ఇటీవలి కాలంలో సిరియాపై అమెరికా దాడులు చేయడం ఇది రెండోసారి. సెప్టెంబర్ నెల చివరిలో ఐసీసీ లక్ష్యంగా అమెరికా గగన తల దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 37 మంది టెర్రరిస్టులు హతమైనట్లు ప్రకటించింది. ఆ ఉగ్రవాదులంతా ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, ఆల్‌ఖైదా అనుబంధ సంస్థలకు చెందినవారేనని తెలిపింది. ప్రస్తుత దాడులతో ఐసీస్ శక్తిసామర్థ్యాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు అమెరికా ప్రకటించింది. తమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే, మిత్ర దేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించే వారిని సహించబోమని అగ్రరాజ్యం తేల్చిచెప్పింది.

# వెల్లివిరిసిన మతసామరస్యం.. మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సామూహిక విందు

**సూర్యాపేట :అక్షిత ప్రతినిధి :**

దసరా పండుగ వేళ మతసామరస్యం వెల్లివిరిసింది. సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మైనార్టీ సోదరులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సామూహిక విందు ఇచ్చారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతిఏడాది మాదిరిగా క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట



ముస్లిం, క్రైస్తవ సోదరులకు సామూహిక విందు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు జగదీశ్ రెడ్డి. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా జగదీష్ రెడ్డి పదేండ్ల పాలనలో జరిగిన సూర్యాపేట అభివృద్ధి, ప్రశాంత వాతావరణం, పెరిగిన ఐక్యతను కొనియాడి.. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, జగదీశ్ రెడ్డిని ఆశీర్వదించారు. ఇక సామూహిక విందుకు హాజరైన ప్రతి ఒక్కరిని జగదీశ్ రెడ్డి ఆప్యాయంగా పలుకరించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ పైప్ లైన్ నిర్మాణ మార్గాన్ని మారుస్తాం : ఎంఎల్ఏ సోమిరెడ్డి



**ముత్తుకూరు అక్షిత ప్రతినిధి :**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం సర్వేపల్లి నియోజకవర్గం లోని కృష్ణపట్నం గ్రామ పంచాయతీ సముద్ర తీర ప్రాంతం వెంబడి ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైపు లైన్ నిర్మాణాన్ని మరోచోటకు మారుస్తామని సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మత్స్యకార గ్రామమైన అర్కాటి పాలెం కు నేడు విచ్చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు ఆయన హామీ ఇచ్చారు. పైపులైను గ్రామం మీదుగా వెళుతుందని ఎన్నికల సమయంలో గ్రామస్తులు సోమిరెడ్డికి చెప్పగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించారు. సూపర్ క్రిటికల్ అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ కేంద్రం సమీపంలో పెట్రోలియం పైపులైను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పడంతో మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు యేకొల్లు కోదండ రామయ్య, ఈదురు రామ్మోహన్ రెడ్డి, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు రాగాల శివకృష్ణ, నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, తిన్నెల పూడి సిద్దు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పెద్దమ్మ తల్లి ఆలయం కిట కిట



**హైదరాబాద్, : అక్షిత ప్రతినిధి :**

నవరాత్రులు నేటితో ముగియనున్నాయి. దీంతో జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. దసరా పర్వదినం సందర్భంగా పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల క్యూలతో ఆలయ పరిసర ప్రాంతాలు నిండిపోయాయి. కాగా, ఈ రోజు జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో వాహన పూజలు నిర్వహించనున్నారు. వాహన పూజ నిర్వహించేందుకు భారీగా యజమానులు తమ వాహనాలను పెద్దమ్మ తల్లి దేవాలయానికి తీసుకు వచ్చారు. ఇక ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి.. శనివారం ఉదయం పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమెకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ..

# ఆ హక్కు సమంతకు మాత్రమే ఉంది: సీపీఐ నారాయణ..

హైదరాబాద్: **అక్షిత ప్రతినిధి :**

అక్కినేని నాగచైతన్య, సమంత విడాకులపై తెలంగాణ దేవాదాయ, పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వల్లే వారిద్దరూ విడాకులు తీసుకున్నారంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించాయి. దీనిపై అక్కినేని నాగార్జున తన కుటుంబం పరువు పోయేలా మంత్రి సురేఖ మాట్లాడారంటూ నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. మరోవైపు కేటీఆర్ కూడా మంత్రిపై పరువు నష్టం దావా వేశారు. పలువురు సినీ ప్రముఖులు సైతం కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దీంతో ఆమె తన మాటలు వెనక్కి తీసుకున్నప్పటికీ వివాదం మాత్రం చల్లారలేదు. అయితే తాజాగా ఈ వివాదంలోకి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ ఎంట్రీ ఇచ్చారు. అక్కినేని నాగార్జున, బిగ్ బాస్ షోపై సంచలన ఆరోపణలు చేశారు. పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా వేయడం హాస్యాస్పదం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణ మాట్లాడుతూ..” పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా వేస్తారా?. బిగ్ బాస్ ద్వారా పరువు పోగొట్టుకున్న నాగార్జున.. కొండా సురేఖపై కోర్టులో దావా వేశారు. ఏదైనా ఉంటే కోర్టును సమంత ఆశ్రయించిన అర్థం ఉంటుంది గానీ.. బిగ్ బాస్ ద్వారా అన్ పాపులరైన నాగార్జున దావా వేయడమంటే దానికి అర్థమే లేదు. మంత్రి కొండా సురేఖ తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు. ఇంకా దాని గురించి కోర్టుకు పోవాల్సిన పని లేదు. అయినా సరే బిగ్ బాస్ ద్వారా అత్యంత అన్ పాపులరైన, పరువు పోగొట్టుకున్న నాగార్జున పరువు నష్టం దావా వేయడమంటే అదొక జోక్ తప్ప మరొకటి కానే కాదు” అని అన్నారు.



# బిగ్ బ్రేకింగ్.. జానీ మాస్టర్ తల్లికి గుండెపోటు

**హైదరాబాద్ :అక్షిత ప్రతినిధి :**

టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తల్లి గుండెపోటుకు గురయ్యారు. లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ జైలుకు వెళ్లడంతో బెంగతో ఉన్న తల్లి బీబీ ఖాన్ గుండెపోటుకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆమెను హుటాహుటిన నెల్లూరులోని బొల్లినేని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. జానీ మాస్టర్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక జానీ మాస్టర్ కేసులో బాధితురాలిగా ఉన్న యువతిపై ఓ యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు పెట్టిన శ్రష్టి వర్మపై నెల్లూరు పోలీసులకు జానీ మాస్టర్ అల్లుడు షమీర్ ఫిర్యాదు చేయడం.. ఆమెపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. జానీ మాస్టర్‌పై అత్యాచారం కేసు పెట్టిన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ తనను లైంగికంగా వేధించిందంటూ జానీ మాస్టర్ అల్లుడు షమీర్ నెల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన మామ జానీ మాస్టర్‌తో కలిసి హైదరాబాద్, చెన్నైలలో షూటింగ్‌లకు వెళ్లినప్పుడు ఆమె లిఫ్ట్, రెస్ట్ రూమ్, లాడ్జిలో తనపై లైంగిక దాడి చేసి, నగ్న ఫొటోలు తీసి బెదిరించిందన్నాడు. అప్పుడు తాను మైనర్‌నని చెప్పాడు. ఆమెపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. కాగా దీనిపై ఫిర్యాదు తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.



# నిత్యావసర వస్తువుల ధరలపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా పండుగ రోజు కూడా సమీక్షలు నిర్వహిస్తున్నారు.. ఉండవల్లిలోని తన నివాసంలో ఈ రోజు సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకు మంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు పౌరసరఫరాల శాఖ ద్వారా చేపట్టిన చర్యలపై సమీక్షించారు సీఎం చంద్రబాబు.. అయితే, నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు మంత్రి నాదెండ్ల ., అధికారులు..డిమాండ్ కు తగిన విధంగా నిత్యావసర వస్తువుల దిగుమతి, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష చేశారు.. ప్రస్తుతం రైతు బజార్ల ద్వారా చేపట్టిన వివిధ అమ్మకాలు, కౌంటర్ల ఏర్పాటుపై కూడా సీఎం కు వివరించారు అధికారులు..కాగా, క్రమంగా కూరగాయలు, వంటనూనెలు.. ఇలా అన్ని వస్తువుల ధరలు పైపైకి కదులుతోన్న సమయంలో.. టమోటాలు, ఉల్లిగడ్డ, వంటనూనెలు.. ఇలా కొన్నింటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్కువ ధరకే అందిస్తున్నది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073